విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | సోమవారం 10 జూన్ 2024 | పేజీలు : 4 వెల : రూ.2


## నరేంద్ర మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం



**మన వార్త** నరేంద్ర మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, అమిత్ షా, జేపీ నడ్డా తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి దేశంలోని ప్రముఖులతో పాటు పలువురు విదేశీ అధినేతలు కూడా హాజరయ్యారు. గతంలో తొలి ప్రధాని అయిన జవహార్‌లాల్ నెహ్రూ వరుసగా మూడుసార్లు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత మూడుసార్లు వరుసగా ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఎవరికి రాలేదు. అలాంటి అరుదైన ఛాన్స్ ఇప్పుడు నరేంద్ర మోదీ సొంతం చేసుకున్నారు. 1971లో ఆరెఎస్సెస్ కార్యకర్తగా , ఆ తర్వాత 1985 నుంచి బీజేపీతో రాజకీయ ప్రయాణం ప్రారంభించిన మోదీ అంచెలంచెలుగా ఎదిగి ప్రధాని స్థాయికి చేరుకున్నారు.

## రాష్ట్రంలో తెల్ల రేషన్‌కార్డుల ద్వారా పేదలందరికీ సన్న బియ్యం...



**మన వార్త** రాష్ట్రంలో తెల్ల రేషన్‌కార్డుల ద్వారా పేదలందరికీ సన్న బియ్యం అందిస్తామని పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నాలుగు నెలల్లో సన్నబియ్యం సరఫరా చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డితో కలిసి విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, హౌసింగ్ బోర్డు శాఖల అధికారులతో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. రైతులు పండించిన సన్న ధాన్యానికి రూ.500లు బోనస్ అందిస్తామన్నారు. అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వ అధికారులు లంచాలు తీసుకోవద్దని, బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి జవాబుదారీతనంగా వ్యవహరించాలని సూచించారు. విద్యుత్ కొరత లేకుండా చూడాలని, లోవోల్టేజీ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, రైతులకు 24 గంటల విద్యుత్ అందించాలని ఆయన అన్నారు.

### కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఎంపీ బండి సంజయ్...

## దద్దరిల్లిన కర్తవ్యపథ్



**మన వార్త** కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు..మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వంలో ఆయనకు కేబినెట్ లో చోటు లభించింది.చిన్ననాటి నుంచే స్వయం సేవక్ గా పని చేసిన ఆయన..రెండు సార్లు ఎంపీగా గెలిచారు. గతంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన ఆయనకు బీజేపీ జాతీయ కార్యవర్గంలో చోటు కల్పించారు. ఇప్పుడు ఏకంగా కేబినెట్ లోకి తీసుకున్నారు. దీంతో కరీంనగర్ వ్యాప్తంగా సంబురాలు మిన్నంటాయి.కేంద్ర మంత్రులుగా వరుసగా రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్, నిర్మలా సీతారామన్, జైశంకర్, కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, అశ్వనీ వైష్ణవ్, జితన్ రామ్ మాంజీ, పలువురు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటైన ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో బీజేపీ అగ్రనేతలు, సీనియర్ నాయకులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు హాజరయ్యారు.

### తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మరో గుడ్‌న్యూస్ చెప్పిన

## కాంగ్రెస్ ప్రభుత్వం



**మన వార్త** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మరో గుడ్‌న్యూస్ చెప్పింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలోకి మరో 65 చికిత్సలను చేర్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది.యాంజియోగ్రామ్, పార్కిన్ సన్, వెన్నెముక సంబంధించి తదితర చికిత్సలను పథకం జాబితాలో చేర్చినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇందుకు అవసరమైన రూ.497 కోట్ల 29 లక్షలను విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు.కాగా, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రాష్ట్రంలోని 1,402 ఆస్పత్రుల్లో ఇప్పటివరకు 1,672 చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. వైద్య నిపుణుల సూచనల మేరకు 1,375 చికిత్సలకు ప్యాకేజీల ధరను పెంచింది. ప్రభుత్వం ఈ పథకం కింద ఒక్కొక్కరికి గరిష్టంగా రూ.10 లక్షల విలువ గల వైద్యాన్ని అందిస్తోంది. సుమారు 2.84కోట్ల మంది లబ్ధి పొందినట్లు ప్రభుత్వం వెల్లడించింది.మరోవైపు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలుపై జూన్ 7న సచివాలయంలో జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆరోగ్యశ్రీ ప్యాకేజీల ధరలు పెంచడంతో పాటు కొత్త చికిత్సలు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు.ప్రస్తుతం ఉన్న 1,375 చికిత్సలకు ధరలు పెంచడంతో పాటు 65 కొత్త చికిత్స విధానాలను చేర్చాలని భావించారు. ఇక, రాజీవ్ ఆరోగ్యశ్రీ లేని వారికి ఆయుష్మాన్ భారత్?లోని 98 చికిత్స విధానాలకు సుమారు రూ.189.93 కోట్లతో పాటు కొత్తగా చేర్చిన 65 చికిత్సలకు దాదాపు రూ.158.20 కోట్ల ఖర్చువుతుందని అంచనా వేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి



**శంకరపట్నం,జూన్09(మన వార్త ప్రతినిధి )**

శంకరపట్నం మండల కేంద్రంలో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తగట్టు గ్రామానికి చెందిన పిట్టల మహేష్(17) అతని స్నేహితుడు నర్సింగోజు అరవింద్(18) ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం కేశవపట్నం వెళ్లి తిరిగి కొత్తగట్టుకు వస్తున్న క్రమంలో శ్రీ లక్ష్మీ రైస్ మిల్ వద్దకు రాగానే లారీని ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## నెత్తురోడుతున్న గాజా



నలుగురు బందీల విడుదల కోసం జరిగిన ఆపరేషన్‌లో 274 మంది మృతి700 మందికి పైగా గాయాలుదేర్-అల్-బలాహ్: సెంట్రల్ గాజాలో శనివారం నలుగురు బందీల విడుదల కోసం ఇజ్రాయెల్ చేపట్టిన ఆపరేషన్‌లో ఏకంగా 274 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు.దాదాపు 700 మంది గాయాల పాలయ్యారు. మృతుల్లో చిన్నారులు, మహిళలు ఉన్నారు. ఈ విషయాన్ని గాజా పాలస్తీనా ఆరోగ్య విభాగం తెలిపింది. తొలుత ఈ ఆపరేషన్‌లో 100 మంది చనిపోయారని ఇజ్రాయెల్ పేర్కొంది. అయితే ఈ సంఖ్య 274కు చేరింది. బాధితుల హాహాకారాలతో అల్-అఖ్సా ఆసుపత్రి నిండిపోయినట్లు ఓ స్వచ్ఛంద సంస్థ తెలిపింది. బందీలను రక్షించే సమయంలో బలగాలపై భారీఎత్తున దాడులు జరిగాయని ఇజ్రాయెల్ సైన్యం అధికార ప్రతినిధి డేనియల్ హగారీ తెలిపారు ఆపరేషన్‌లో ఓ అధికారి మృతి చెందినట్లు చెప్పారు.”నుసీరాత్‌లోని రెండు వేర్వేరు అపార్ట్‌మెంట్‌లలో బందీలను ఉంచారు. వాటి మధ్య దాదాపు 200 మీటర్ల దూరం ఉంది. రెండు భవంతుల్లోకి మా బలగాలు ఒకే సమయంలో ప్రవేశించాయి. అయితే.. వారిపై పెద్దఎత్తున దాడులు జరిగాయి. ఈ క్రమంలోనే దాదాపు 250 మందిని కిడ్నాప్ చేసి గాజాకు తరలించారు. నవంబరులో ఇరుపక్షాల నడుమ కాల్పుల విరమణ సమయంలో కొంతమందిని విడిచిపెట్టారు. ఇంకా 120 మంది హమాస్ చెరలో ఉన్నారని ఇజ్రాయెల్ చెబుతోంది. వారిని గాజాలోని జనసమ్మర్థ ప్రదేశాలు, సొరంగాల్లో ఉంచినట్లు సమాచారం. దీంతో.. వారిని కాపాడటం టెల్‌అవీవ్‌కు సవాల్‌గా మారుతోంది. ఫిబ్రవరిలోనూ ఇదే తరహా ఓ ఆపరేషన్ నిర్వహించి, ఇద్దరు బందీలను కాపాడగా.. ఈ క్రమంలో 74 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు.

# మహిళా ప్రాణాలు కాపాడిన ఫైర్ సిబ్బంది..



**చందుర్తి మండల్, జూన్ 0(9 (మన వార్త ప్రతినిధి ముఖేష్)** వేములవాడ పట్టణంలోని బద్ది పోచమ్మ ఆలయ సమీపంలో ప్రమాదవశాత్తు కూర రాజమణి అనే మహిళ (45) చేత బావిలో జారి పడింది. స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది ఆ మహిళను రిస్క్ చేసి ప్రాణాలతో కాపాడి బయటకు తీశారు. మహిళను 108 వాహనంలో స్థానిక ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందిన వెంటనే హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి మహిళ ప్రాణాలను కాపాడినందుకు స్థానికులు, పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ అగ్నిమాపక సిబ్బంది లీడింగ్ ఫైర్ మాన్ మునీంద్ర చారి, ఫైర్ మాన్ మారం రాజేశ్వర్, జీవన్ రెడ్డి, యాదగిరి ఉన్నారు..

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష సెంటర్లు ను

## పరిశీలించిన ఎస్పీ అఖిల్ మహాజన్..



**వేములవాడ, జూన్ 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
జిల్లాలోనీ 15 సెంటర్లలో అన్ని ఏర్పాట్లు చేసాం అన్ని రూట్లలో కలిపి 150 సిబ్బంది తో ఏర్పాటు చేశాం ప్రతి సెంటర్ కు సీఐ, ఎస్ఐలను ఏర్పాటు చేశాం అభ్యర్థులకు ప్రెస్ నోట్, వాట్సాప్, స్టేటస్ ద్వారా సమాచారం చెరవేశాం సెంటర్ లోపలికి ఎలాంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు అనుమతించడం లేదు, బైట్: అఖిల్ మహాజన్ ఎస

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వేములవాడ జూన్ 09 ( మన వార్త ప్రతినిధి )**
వేములవాడ పట్టణంలోని జవహర్ లాల్ నెహ్రూ హై స్కూల్ లో 2002-2003వ సంవత్సరంలో పదవతరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. 21 సవంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ నరహరిశర్మ, ఉపాధ్యాయులు జహన్మోహన్, వేణు, సూర్యప్రకాష్, రమేష్, శ్రీకాంత్, ఊర్మిళ, ఉమారాణి, విద్యార్థులు కీసరి అర్జున్, నేరెళ్ల మధు, సాగరం మహేష్, నామాల శేఖర్, అయ్యప్ప, సాయి కృష్ణ , వంశీ, కర్ణ, మురళి, శిరీష, సాత్విక, అనుష, శ్రీనిత, స్వాతి, శ్వేత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు

# గొల్లగూడెంలో గంగమ్మ ముత్యాలమ్మ తల్లి బోనాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 9 ( మన వార్తా ప్రతినిధి పాలుగున)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం గొల్లగూడెం గ్రామంలో గంగమ్మ ముత్యాలమ్మ బోనాల సంబరాలు జరిగాయి .ఈ సంబరాల్లో గ్రామ పెద్దలు వీర్లసత్యం మాట్లాడుతూ గంగమ్మ ముత్యాలమ్మ మా ఊరి దేవతలుగా పూజిస్తామని మా కుల పెద్దలు మా తాతలు తండ్రుల నుంచి ఆచారం కొనసాగుతుందని మాకు ఏ కష్టం వచ్చినా ఈ దేవతలను ప్రార్థిస్తామని ప్రతి సంవత్సరం జూన్ నెలలో ఈ సంబరాలు చేసుకుంటామని పాడిపంట చల్లగా చూడాలని ఆ దేవుని కోరుకుంటామని చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు (కాట్రేవులమల్లయ్య కసన బోయిననరసింహారావు జక్కుల వసంత జక్కుల నరేష్ మామిడాల శీను) తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...




**శంకరపట్నం,జూన్09(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1989-90 బ్యాచ్ కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 35 సంవత్సరాల తర్వాత ఒక చోట కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. విందు వినోదాలతో సాయంత్రం వరకు సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, కీసర సంపత్,మోల్గూరి వేణుగోపాల్, వాసుదేవ, లక్ష్మణ్ గణపతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# వట్టెముల గ్రామంలో పోచమ్మ బోనాల మహోత్సవం



**వేములవాడ, జూన్ 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ రూరల్ మండలం వట్టెముల గ్రామంలో రెడ్డి సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోచమ్మ బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు సంఘ సభ్యులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించారు.

# మేడ్చల్ కలెక్టర్ చెరువుల ను ప్రభుత్వ భూములను కాపాడండి..



**-కూకట్ పల్లి జోనల్ ఆఫీసులో కంప్లైంట్ చేసిన గత 45 రోజులైనా పట్టించుకోని అధికారులు..**
**మల్కాజ్గిరి జిల్లా జూన్ 9 (మన వార్త ప్రతినిధి: అంతోని)**
మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ లోని కృష్ణానగర్ కాలనీ లో సర్వే నంబర్ 147 146 మోతుకులకుంట ఎఫ్ టి ఎల్ లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు.గత మూడు రోజుల నుంచి భారీగా వర్షాలు పడుతుండడంతో కాలనీలోని డ్రైనేజీలు వర్షపు నీరు రోడ్లపై దర్శనమిస్తున్నాయి. చెరువులో పోయే వర్షపు నీరు డ్రైనేజ్ నీరు రోడ్లపై ప్రవహిస్తున్నా పట్టించుకోని అధికారులు.కూకట్ పల్లి జోనల్ ఆఫీస్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. గత రెండు నెలలు అయినా పట్టించుకున్న పాపాన పోలేదు జోనల్ అధికారులు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో చెరువులు కుంటలు నాళాలు కూడా వదిలిపెట్టలేరు. ప్రజలు మార్పు కోరారు ఇంద్రమ్మ రాజ్యం వచ్చింది అని అనుకున్నా గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరిస్తున్నారు. ప్రతిపక్ష నాయకులు ఎఫ్ టి ఎల్ పరిమితులలో నిర్మాణం పై ఎటువంటి చర్య తీసుకోలేదని ఆరోపిస్తున్నారు ప్రతిపక్ష నాయకులు. అక్రమ నిర్మాణాలపై కూల్చడం లేదు కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. చెరువులు ఎఫ్ టి ఎల్ లో ఇండ్ల నిర్మాణం జరిగినా కూడా అధికారులకు అక్రమ నిర్మాణాల స్పష్టంగా కనిపిస్తున్న ఎందుకు పట్టించుకోలేదని ప్రతిపక్ష నాయకులు అడుగుతున్నారు. సుమారు నాలుగు కోట్ల ప్రభుత్వ ఆస్తి అక్రమ నిర్మాణదారుల చేతుల్లో ఉన్నాయి. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు మరియు ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తున్నారు.

# చిత్రలేఖనానికి జీవం పోస్తున్న యువకుడు అభినందించిన గ్రామస్తులు



**చందుర్తి మండల్, జూన్ 09 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**
అతను ఒక స్వర్ణకారుడు, బంగారు వెండి ఆభరణాలు తయారు చేయడంలో దిట్ట, కానీ అతని మనసులో ఏదో ఒక వెలితి, మక్కువ కలిగిన చిత్రలేఖనం కి దూరంగా ఉన్నానని ఒక బాధ, అందుకే మళ్లీ చిత్రలేఖన వైపుకి మనసు మళ్లించాడు, ఎన్నో అద్భుతమైన కళాఖండాలను గీశాడు, అతడు ఎలాంటి చిత్రాన్నైనా సరే పెన్సిల్ ఆర్ట్ తో ఉన్నది ఉన్నట్టుగా గీసేస్తాడు, అతను చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన దుర్శెట్టి ఆగమాచారి సరిళ దంపతుల కుమారుడు అనిల్, చిన్నతనంలో ఆర్థిక ఇబ్బందులతో చదువును మధ్యలో ఆపేశాడు అతనికి ఇష్టమైన ఫైన్ ఆర్ట్ నేర్చుకుందాం అంటే ఆర్థిక పరిస్థితి అడ్డు వచ్చింది, దాంతో తన కులవృత్తి అయిన స్వర్ణకార వృత్తిని చేపట్టి ఆర్థికంగా కుటుంబ భారాన్ని మోస్తున్నాడు. కానీ తనకి ఇష్టమైన చిత్రలేఖనన్ని వదులుకోలేక ఖాళీ సమయంలో వివిధ రకాల దేవుళ్ళ చిత్రపటాలను అలాగే రకరకాల జంతువులను అలాగే ఎవరైనా ఫోటో ఇచ్చినట్టయితే దానికి పెన్సిల్ ఆర్ట్ తో ఒరిజినల్ కు జిరాక్స్ కాపీ లాగా పెయింటింగ్ చేసి ఇస్తాడు. ఎవరైనా పెన్సిల్ ఆర్ట్ కావలసినవారు అతని సంప్రదించినట్టయితే రెండు మూడు రోజుల్లో గీసి ఇస్తాడు. ఇతనికి ప్రభుత్వం నుండి ఏదైనా ప్రోత్సాహం లభిస్తే ఇంకా మంచి మంచి చిత్రాలు గీస్తాడని ఆశిస్తున్నారు కళలు అంతరించిపోతున్న ఈ సమయంలో ఇతను చిత్రలేఖనంకు జీవం పోస్తున్నాడని గ్రామస్తులందరూ అందరూ అతడిని ప్రశంసిస్తున్నారు.

# కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమక్షంలో సిపిఐలో చేరికలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 9 ( మనవార్త ప్రతినిధి పాల్గొన)**
కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యాలయంలో కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తో కలిసి నడిచేందుకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సారథ్యంలో 12వ వార్డు కౌన్సిలర్ కూరపాటి విజయలక్ష్మి, 19 వ వార్డు కౌన్సిలర్ బండి నరసింహా వారితోపాటు 100 కుటుంబాలు సిపిఐ లో చేరారు .ఈ సందర్భంగా వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా,వారితోపాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, యూనియన్ నాయకులు వంగ వెంకట్, రమణ మూర్తి, సిపిఐ వార్డు కౌన్సిలర్లు కంచర్ల జములయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, యూసఫ్ మాచర్ల శ్రీనివాస్, చారి, విజయ్, దుర్గా కళ్యాణి, సిపిఐ నాయకులు బత్తుల సురేష్, అజీజ్, నేరెళ్ల రమేష్, లగడపాటి రమేష్ చంద్ర, గుత్తుల శ్రీనివాస్ మిర్యాల రాము ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫాహిం, అస్లాం, గోపి, ఎరుకల రామారావు, తదితరులు ఉన్నారు

# పాడి కౌశిక్ రెడ్డి ఖబర్దార్...



**-పొన్నం పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం.....**
**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్**
**సైదాపూర్ జూన్ 9 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన రాష్ట్ర బీసీ మరియు రవాణా సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీద అసత్య ఆరోపణలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లాలని తపన పడుతున్న పొన్నం ప్రభాకర్ కు ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక నే ఇలాంటి ఆరొపనలు చేస్తున్నారని ,గతంలో పొన్నం ప్రభాకర్ వెంట తిరిగి, తనకే వెన్నుపోటు పొడిచిన కౌశిక్ రెడ్డి ఈరోజు పొన్నం గురించి అసత్య ఆరోపణలు చేయడం సరైనది కాదు అని ఇకనైనా నీ అహంకారం తో మాట్లాడే మాటలు మాను కోవాలని . లేనిపక్షంలో హుస్నాబాద్ కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు కూడా కౌశిక్ రెడ్డిని కరీంనగర్ జిల్లాలో తిరగకుండా చేస్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండారపు శ్రీనివాస్, ఎర్ల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు వెల్ది రాజు, బొమ్మ గోని రాజు, మేకల రాజు, తిరుపతి నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ మోహన్ రావు, అందే వెంకటేశ్వరరావు, రామకృష్ణ,విష్ణు,సందీప్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గంగాభవాని తల్లి బోనాల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**వేములవాడ, జూన్ 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
మూలవాగులో,గుడి చెరువులో మురికినీరు కలవకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు ఆదివారం వేములవాడ పట్టణంలో గంగపుత్ర సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గంగాభవాని తల్లి బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు వారు మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు వలన సకాలంలో వర్షాలు పడి చెరువులు నిండి ప్రజాలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నారు గంగమ్మ తల్లి వద్దకు వచ్చేలా అనుబంధంగా బ్రిడ్జి నిర్మాణనికి గతంలోనే అంచనాలు రూపొందించి అధికారులకు పంపమని కానీ ఎన్నికల కోడ్ కారణంగా కొంత ఆలస్యం అయ్యిందన్నారు త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం అవతాయన్నారు మూల వాగులో,గుడి చెరువులో మురికి నీరు కలవకుండా చర్యలు చేపడుతున్నాం అన్నారు గుడిచెరువు లోకి మురుగు నీరు చేరడం వలన చేపలకు ఆక్సిజన్ అందక చనిపోతున్నాయని ,అలాగే యాత్రికులు కూడా మురుగు నీరు ద్వారా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు 16 కాలువల ద్వారా మురికి నీరు గుడి చెరువులోకి కలవకుండా ఉ ఒడేందుకు చర్యలు తీసుకోవాలని గత ప్రభుత్వంలో ఎన్ని సార్లు విన్నవించుకున్న పట్టించుకున్న పాపానపోలేదన్నారు చుక్కా మురికి నీరు గుడి చెరువులోకి, మూల వాగులోకి చేరకుండా ప్రభుత్వం త్వరలోనే పనులను ప్రారంభిస్తుదన్నారు వచ్చే పండగ ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగేలా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం..



**జమ్మికుంట, జూన్ 09( మన వార్త ప్రతినిధి):** మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ పై హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య అధ్వర్యంలో పార్టీ శ్రేణులు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పోరాటంలో ప్రాణాలకు లెక్కచేయకుండా పోరాడిన వ్యక్తి మంత్రి పొన్నం ప్రభాకర్ అని గుర్తు చేశారు.అలాంటి మచ్చలేని మనిషి పై అక్రమార్కుడు,అవినీతి పరుడని, బూడిద లారిల ద్వారా వందలాది కోట్ల కుంభకోణం జరుగుతుందని అందులో మంత్రి పొన్నం ప్రభాకర్ కు సంబంధం వుందని,మంత్రి పదవినుంచి బర్తరఫ్ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పై కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. శాసన సభ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్లె గా గెలిస్తే విజయ యాత్ర ఓడిపోతే శవ యాత్ర చూస్తరని ప్రజలకు చెప్పి కౌశిక్ రెడ్డి ఓట్లు వేయించుకుని ఎమ్మెల్లె గా గెలిచి ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం బీ ఆర్ ఎస్ పార్టీ కనుమరుగవుతు%శీ%టే జీర్ణించుకోలేక ఎమ్మెల్లె హెూదాను మరచి మతిభ్రమించి కౌశిక్ రెడ్డి ఒక వీధి నాయకునిగా ప్రవర్తిస్తున్నాడని మండిపడ్డారు.మంత్రి పొన్నం ప్రభాకర్ కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని యెడల నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సజ్జద్ అలీ మొహమ్మద్,మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాచపల్లి రమేష్, 11వ వార్డు కౌన్సిలర్ బిట్ల మోహన్, తోట స్వప్న , పొనగంటి రవీందర్, బుర్ర కుమార్ గౌడ్, దొగ్గల భాస్కర్, మేక మల్ల అశోక్, కోడిగుడి మొగులయ్య, దేవేంద్ర చారి, ఏ బూసి ఓదెలు, చాంద్ పాషా, రాజ కొమురయ్య, పొన్నగంటి కుమార్, పొనగంటి విష్ణువర్ధన్,సతీష్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీ రావు కు నివాళి అర్పించిన కాంగ్రెసు నాయకుల



**జమ్మికుంట, జూన్ 09( మన వార్త ప్రతినిధి):** ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతిపట్ల చింతిస్తూ యూత్ కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సజ్జద్ అలీ మొహమ్మద్ అధ్వర్యంలో పార్టీ శ్రేణులు జమ్మికుంట గాంధీ చౌరస్తా లో రామోజీరావు చిత్ర పటానికి నివాళులు అర్పించారు. రామోజీరావు అకాల మరణం చెందడం బాధాకరం అని అన్నారు.ప్రముఖ వ్యాపార దిగ్గజం, మీడియా , ప్రపంచ పేరుగాంచిన రామోజీ ఫిల్మ్ సిటీ వ్యవస్థాపకులు ఎందరికో వృత్తిని కల్పించి సినీ కళను ప్రోత్సహించిన, మార్గదర్శి చిట్ ఫండ్స్ వ్యవస్థాపకులు, ఈ - టీవీ చానల్స్ ద్వారా రైతన్నలకు ఉపయోగపడే విధంగా అన్నదాత కార్యక్రమాల సృష్టికర్త, పచ్చళ్ళ వ్యాపారంతో మొదలుపెట్టి ఇంతింతై వటుడింతై అన్నట్లుగా ఎదిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సుపరిచితులుగా, ఎందరికో ఉపాధిని కలిపించిన ప్రముఖ మేధావి అని అన్నారు.ఈనాడు పత్రికను ప్రారంభించి ఎన్నో విడుదొడుకులను ఎదుర్కొని అంచలంచలుగుగా ఎదిగి ఎందరికి ఉపాధి అవకాశాలు కల్పించారనిఆయన సేవలను కొనియాడారు.యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మొలుగురి సదానందం,దొడ్డే నవీన్, రంజాన్, పింగిలి రమేష్, బుర్ బుర్ర కుమార్ గౌడ్ , కల్లపల్లి వినోద్, రాజేశ్వరరావు, శ్రీకాంత్, మహమ్మద్ జావిద్, శివ, సంజయ్ సాహూ, శ్రీధర్, పర్వేజ్, జియా అలీ ఇతర సీనియర్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## అ ' పూర్వ ' విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



**హుజురాబాద్ జూన్ 09( మన వార్త ప్రతినిధి):** హుజరాబాద్ పట్టణంలోని స్థానిక క్లబ్ లో ఆదివారం ఎస్.ఎస్.సి 1974 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా గోల్డెన్ జూబ్లీ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ 1974 ఎస్.ఎస్.సి బ్యాచ్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత (హైస్కూల్) పాఠశాలలో విద్యనభ్యసించారు. అలాగే ఇదే బ్యాచ్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యను 1974 - 1976 విద్యా సంవత్సరంలో విద్యను పూర్తి చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళాశాలకు ప్రిన్సిపాల్ గా ఆర్. దేశ్ ముఖ్ అప్పుడు పని చేసేవారు. ఆ కాలంలో ఉన్నత పాఠశాలలో భయం, భక్తి ప్రేమతో విద్య నేర్పేవారని విద్యార్థులు తెలిపారు. గురువులు విద్యతో పాటు ఎన్.సి.సి ఎన్ఎస్ఎస్, స్కౌట్, క్రీడలు లలో కూడా తమను ప్రోత్సహించే వారిని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా బాల్యంలో చేసిన చిలిపి స్మృతులను గుర్తు చేసుకుంటూ తుచుకున్నారు. 50 సంవత్సరాల క్రితం విద్యను అభ్యసించడానికి ఉన్నత పాఠశాలకు వెళితే ఎంతో సాధారణంగా, క్రమశిక్షణతో పాటు సరైన విద్యను మాకు అందించి గురువులు మాకు మార్గదర్శకులుగా నిలిచారని విద్యార్థులు తెలిపారు.అలాగే 1974 సంవత్సరం లో ఎస్.ఎస్.సి పూర్తిచేసుకుని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యనుభ్యసించామని తెలిపారు. మా గురువులకు ఆదర్శంగా నిలిచామని వారు తెలిపారు. గురువుల విద్యా బోధన ద్వారా విద్యార్థులమైన మేము వివిధ విషయాలలో, వివిధ ఉన్నత రంగాలలో నిష్ణాతుల మైనామని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తమకు విద్య నేర్పిన గురువులను పూలదండలతో సన్మానించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సబ్బని శివాజీ, మంచికట్ల వెంకటరాజం, మేకల రాజిరెడ్డి, హల్లెపు రవీందర్ రావు, మోకిలా రాజేందర్, భీమోజుసదానందం, డి. ఉపేందర్, కొత్త అశోక్ రెడ్డి, గంగాధర్, వి. వెంకటేశ్వరరావు, అంగీరస రాజేంద్రప్రసాద్, కొమురవెల్లి సుధాకర్, సాదుల రవీందర్, మంచికట్ల రామ్మూర్తి, కే. కృష్ణ కుమార్, జునూతుల రంగారెడ్డి తదితర విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులతో పాటుగా ఆనాటి అధ్యాపకులైన సి. వీరయ్య, కిషన్ రావు, ఈదారెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీరిని విద్యార్థులు ఘనంగా సన్మానించి సత్కరించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కొమ్మిడి..



**వీణవంక, జూన్ 09( మన వార్త ప్రతినిధి):** ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందిన మృతుడి కుటుంబానికి తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అతిధి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి అందించారు.వీణవంక మండలం లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన దాసారపు శ్యామ్ అనారోగ్యంతో మృతి చెందగా ఇట్టి విషయాన్ని తెలుసుకున్న అతిధి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి తన అనుచరులతో మృతుడి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.మానవసేవే మాధవ సేవగా భావించి తన వంతు సహాయం అందించామని అనుచరులు తెలిపారు. ఈ కార్యక్రమములో రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు సతీష్ కుమార్,మాజీ సర్పంచ్ సుజాత లక్ష్మణ్,మద్దుల ప్రశాంత్,శ్రావణ్, ప్రభుదాస్,శ్రీనివాస్,రవి,రాజిరెడ్డి,పరశు రాం రెడ్డి,రామ్ చందర్,రాకేష్, వెంకటేష్,ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు





**శంకరపట్నం,జూన్09(మన వార్త ప్రతినిధి నేరెల్ల సంతోష్)** శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ జాతరలో భాగంగా ఆదివారం పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు.మహిళలు బోనం నెత్తిన ఎత్తుకొని డప్పు చప్పుల మధ్య మేళా తాళాలతో,పోతురాజుల విన్యాసాలతో,శివసత్తుల నాట్యాలతో,పోచమ్మ తల్లి గుడికి చేరుకొని బోనాన్ని నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్, మొలంగూరి సదానందం, గొడిశాల ప్రవీణ్,కమిటీ సభ్యులు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ని కలిసి శుభాకాంక్షలు

### తెలిపిన బిజెపి రాష్ట్ర నాయకులు కొక్కు దేవేందర్ యాదవ్



**గంభీరావుపేట జూన్ 9 (మన వార్త ప్రతినిధి)** గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు కొక్కు దేవేందర్ యాదవ్ కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోయే బండి సంజయ్ కుమార్ ను ఢిల్లీలోని అతని నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**హుజురాబాద్ జూన్ 09( మన వార్త ప్రతినిధి):** శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల 1996 -97వ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం హుజురాబాద్ లోని విశేష ఫంక్షన్ హాల్ జరిగింది. 27 సంవత్సరాల తర్వాత విద్యార్థులంతా ఆనందంగా గడిపారు. పాఠశాల ప్రధానాచార్యులు సుధాకర్ రావు, బలగం కొమురయ్య (సుధాకర్ రెడ్డి) ఆచార్యుల ఆధ్వర్యంలో ఈ సమ్మేళనాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వాచార్యులు ఆగయ్య, రవీందర్ రెడ్డి, రామ్ రెడ్డి, తంగళ్ళపల్లి రమేష్, హుస్సేన్, శ్రీకాంత్ శర్మ, మురళీధర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు మానుకో...



**-పత్తి కృష్ణారెడ్డి.**

**జమ్మికుంట, జూన్ 09( మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ నేత పత్తి కృష్ణారెడ్డి తన నివాసంలో పార్టీ శ్రేణులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి చిల్లర ఆరోపణలు మానుకో అని హెచ్చరించారు.రోజుకో కొత్త రకం చర్చ హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల మధ్యలోకి బిఆర్ఎస్ పార్టీ తీసుకొస్తుందని.ఎన్నికల హామీల నెరవేర్చే పనిలో కాంగ్రెస్ ఉంటే చిల్లర ఆరోపణలు చేసి లబ్ది పొందాలని కౌశిక్ రెడ్డి చూస్తున్నాడని ఆరోపించారు.ఎమ్మెల్యే స్థాయిలో ఉండి చిన్నపిల్లాడిలా వ్యవహరించడం తగదన్నారు.రాష్ట్ర మంత్రి పొన్నంకు సంబంధం లేని విషయంలో ఆరోపణలు చేస్తున్నారు.కౌశిక్ పక్కన ఉన్న ఇద్దరు,ముగ్గురు మాటలు విని ఈ పనులు చేస్తున్నారని అన్నారు.వివాదాలు తగ్గించి ప్రజా ప్రయోజనాలు ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని సూచించారు.రోడ్డు మీద చాలా వాహనాలు వెళ్తుంటాయి అన్నింటికీ పొన్నంకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అయిన పొన్నం ప్రభాకర్ సంబందం ఏంటి అని అన్నారు.వేల టన్నుల ఇసుక లోడ్ లు పట్టుకపోయినప్పుడు ఇలాగే ఏందుకు చేయలేదు.ఇసుక ట్రాక్టర్ల ఒనర్ల దగ్గర డబ్బులు తీసుకున్నట్టు కాదు. తెలంగాణ కోసం పెప్పర్ స్ప్రే కళ్ళలో కొట్టినా తెలంగాణ కోసం కొట్లాడిన వ్యక్తి పొన్నం అయితే తెలంగాణ ఉద్యమకారుల మీద రాళ్లు విసిరిన వ్యక్తివి నీవు,తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర పోషించిన పొన్నం అంటే ఏందుకు అంత అక్కసు అని అన్నారు.ఏందుకు మంత్రి నీ భర్తరఫ్ చేయాలి అని ప్రశ్నించారు.70 పేజిలతో హైకోర్టు నుండి నోటీసులు వచ్చాయి.4 రోజులైతే నువ్వు భర్తరఫ్ అవుతావు.కొద్ది రోజుల్లో ఎమ్మెల్యే అనే నీ చీటి చినుగుతుంది కౌశిక్ రెడ్డి అని చెప్పారు.బూడిద రాజకీయాలు చేస్తున్న కౌశిక్ నవ్వుకుంటున్నారు నిన్ను చూసి అని అన్నారు.కౌశిక్ రెడ్డి నీ అనుచరుల చేసిన ప్రభుత్వ భూములు,భూ కబ్జాలు బయటపెడుతం, వ్యక్తిగత దూషణలు కాదు ప్రజాక్షేత్రంలో కొట్లాడాలి,ప్రజా సమస్యల పట్ల పోరాడాలి,చౌకబారు ఆరోపణలు బంద్ చేయండి అని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద, సోషల్ మీడియాలో ఇబ్బంది పెట్టే పనులు చేస్తే వారి మీద చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని అన్నారు. తెలంగాణ 3వ అసెంబ్లీలో మొట్ట మొదటిగా భర్తరఫ్ కాబోతున్నది నువ్వే,జూన్ 26 న నీ భవిష్యత్ బయటపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుంకె రమేష్, ఇంగిలి రామారావు, సజ్జద్ ఆలీ మహమ్మద్, కౌన్సిలర్లు శ్రీపతి నరేష్, కుతాడి రాజయ్య, ముద్దమల్ల రవి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో బిజెపి కార్యకర్తల సంబరాలు...



**గంభీరావుపేట జూన్ 9 (మన వార్తా ప్రతినిధి)** నరేంద్ర మోడీ మూడోసారి దేశ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా మరియు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నేడు కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గంభీరావుపేట మండల భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు నరేంద్ర మోడీ మూడోసారి దేశ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా మరియు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నేడు కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సాయంత్రం గాంధీ చౌక్ వద్ద గంభీరావుపేటలో మండల శాఖ ఆధ్వర్యంలో డీజే సప్పులతో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గడ్డమీద ప్రసాద్ రెడ్డి దేవసాని కృష్ణ పత్తి స్వామి రాజ్ బుచ్చిబాబు సర్వోత్తమ్ అన్వర్ ఎర్ర భాస్కర్ లక్ష్మిపురం రాజు గౌడ్ బోయ లక్ష్మణ్ తో పాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# సోలోగా సూర్య కంగువ విడుదల..?



**మన వార్త** కోలీవుడ్ స్టార్ హీరో సూర్య టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం కంగువ పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో సూర్య 42 ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీకి శివ దర్శకత్వం వహిస్తున్నాడు.మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు నెట్టింట సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. కాగా ఈ సినిమా ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే దానిపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉండగా.. తాజాగా ఇంట్రెస్టింగ్ వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది.ఈ చిత్రం సోలోగా దీపావళి కానుకగా థియేటర్లలో సందడి చేయబోతుందంటూ ఓ వార్త ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం అక్టోబర్ 31న కంగువ రిలీజ్‌కు ప్లాన్ నడుస్తోంది. ఇక ఇదే రోజు అజిత్ కుమార్ నటిస్తోన్న కూడా విడుదలకు రెడీ అవుతున్నట్టు మరో వార్త మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. మరి ముందుగా వచ్చినట్టుగానే సూర్య సింగిల్‌గా వస్తాడా..? లేదంటే అజిత్ కుమార్ సినిమా కూడా అదే టైంలో వస్తుందా..? అనేది తెలియాల్సి ఉంది.సూర్య, బాబీడియోల్ పోటీ పడి మరీ తమలోని కొత్త యాంగిల్‌ను ప్రేక్షకులకు చూపించబోతున్నారని ఇప్పటికే లాంఛ్ చేసినలో గూస్ బంప్స్ తెప్పించే యాక్షన్ సన్నివేశాలతో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ చిత్రంలో బాబీ డియోల్ ఉధిరన్ పాత్రలో భయపెట్టించడం ఖాయమని టీజర్ చెబుతోంది.ఇప్పటికే కంగువ పోస్టర్‌లో సూర్య ఓ వైపు వారియర్‌గా కత్తి పట్టుకుని.. మరోవైపు స్టైలిష్ లుక్‌లో మ్యాజిక్ చేస్తున్నాడు సూర్య. కంగువలో దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న కంగువ 3డీ ఫార్మాట్‌లో కూడా విడుదల కానుంది. సూర్య కెరీర్‌లో అదిరిపోయే ఆల్బమ్స్ అందించిన రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

# 'కల్కి 2898'

## నుండి దీపికాపదుకోన్ తాలూకా పోస్టర్‌ని మేకర్స్ విడుదల






**మన వార్త** 'కల్కి 2898' తాజా అప్‌డేట్‌లు ఒక్కొక్కటీ విడుదలవుతుంటే.. సినిమాపై అంచనాలు అంతకంతకూ పెరిగిపోతూ ఉన్నాయి. ఇప్పటికే ఇండియన్ సినిమా దశను, దిశను మార్చే సినిమాగా 'కల్కి 2898' నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ప్రభాస్, అమితాబ్, కమల్‌హాసన్ పోస్టర్లు ఇప్పటికే విడుదలై అభిమానుల్లో ఆసక్తిని రెట్టింపు చేశాయి. రీసెంట్‌గా ఇందులో ప్రభాస్ నడిపే కారు 'బుజ్జి'ని కూడా ఓ గ్రాండ్ ఈవెంట్‌ని నిర్వహించి మరీ మేకర్స్ రివీల్ చేసిన విషయం తెలిసిందే.ఇప్పుడు తాజాగా దీపికాపదుకోన్ తాలూకా పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. దీపిక ఎమోషనల్‌గా కనిపిస్తున్న ఈ పోస్టర్‌ని ఎక్స్‌లో పోస్ట్ చేసి, 'ఒక ఆశ మొదలయ్యేది ఆమెతోనే' అంటూ ఓ క్యాప్షన్‌ని పొందుపరిచారు. దీనికితోడు ఈ స్టిల్ నేపథ్యం అంతా విజువల్‌గా గ్రాండ్ ట్రీట్ ఇచ్చేలా కనిపిస్తున్నది. దీంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయని చెప్పకతప్పదు. నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో ప్రతిష్టాత్మక వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రానికి సంగీతం: సంతోశ్ నారాయణన్. ఈ నెల 27న సినిమా విడుదల కానుంది.

# కూచిపూడి నాట్యబ్యాస తరగతుల ముగింపు వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్..



**వేములవాడ, జూన్ 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
తెలంగాణ ప్రభుత్వం,భాష సాంస్కృతిక శాఖ, శ్రీ బాల త్రిపుర సుందరి కూచిపూడి నాట్య విద్యాలయం,అమ్మ డాన్స్ అకాడమీ సంయుక్తంగా వేములవాడ పట్టణంలోని శ్రీ వేదగాయత్రీ శక్తి పీఠంలో గత 30 రోజులుగా నిర్వహించిన ఉచిత కూచిపూడి నాట్యబ్యాస తరగతుల ముగింపు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు గాయత్రీ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముగింపు వేడుకల్లో భాగంగా విద్యార్థులు చేసిన కూచిపూడి నృత్యాలను ప్రభుత్వ విప్ తిలకించారు విద్యార్థులను అభినందించారు,అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

# టీ 20లో వెస్టిండీస్ కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ భారీ సిక్స్..



**మన వార్త** టీ 20 వరల్డ్‌కప్ 2024లో భారీ సిక్స్ నమోదైంది. ఈ మెగా టోర్నీలో భాగంగా ఉగండాతో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ భారీ సిక్స్ కొట్టాడు.అతడు కొట్టిన షాట్‌కు బంతి 107 మీటర్ల దూరం వెళ్లి స్టేడియం బయటపడింది.ఇన్నింగ్స్ 11వ ఓవర్ వేసిన ఫ్రాంక్ న్సుబుగా.. తొలి బంతిని ఆఫ్-స్పిన్నింగ్ డెలివరీగా సంధించాడు. ఈ క్రమంలో ఫ్రంట్ ఫుట్‌కు వచ్చిన పావెల్.. లాంగ్-ఆన్ దిశగా భారీ సిక్స్ బాదాడు. దీంతో అందరూ ఒక్కసారిగా షాక్ అయిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.కాగా ఇంతకుముందు ఈ రికార్డు ఇంగ్లండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ పేరిట ఉండేది. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో సాల్ట్ 105 మీట్లర్ల సిక్స్ బాదాడు. తాజా మ్యాచ్‌తో సాల్ట్‌ను పావెల్ అధిగమించాడు. ఇక ఈ మ్యాచ్‌లో 134 పరుగుల తేడాతో వెస్టిండీస్ ఘన విజయం సాధించింది.74 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పసికూన ఉగండా.. విండీస్ బౌలర్ల దాటికి కేవలం 39 పరుగులకే కుప్పకూలింది. విండీస్ స్పిన్నర్ అకిల్ హుస్సేన్ 5 వికెట్లతో ఉగండా పతనాన్ని శాసించగా.. జోషఫ్ రెండు, మోటీ, రస్సెల్, షెఫర్డ్ తలా వికెట్ సాధించారు.ఉగండా బ్యాటర్లలో జుమా మియాగీ(13) టాప్ స్కోరర్‌గా నిలవగా.. మిగితా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. అంతకముందు బ్యాటింగ్ చేసిన విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 173 పరుగుల భారీ స్కోర్ సాధించింది. విండీస్ బ్యాటర్లలో ఓపెనర్ జాన్సన్ చార్లెస్(44) పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా.. రస్సెల్(30 నాటౌట్), పావెల్(23), పూరన్(22) పరుగులతో రాణించారు.

# టీ20 ప్రపంచకప్‌లో మరోసారి పాకిస్థాన్‌పై భారత్‌దే ఆధిపత్యం...



**మన వార్త** పిచ్ బౌలర్ల స్వర్గధామమే.. అక్కడ బ్యాటింగ్ చాలా కష్టమే.. కానీ బ్యాటర్లు మరీ బాధ్యత లేకుండా ఆడి ప్రత్యర్థి ముందు కేవలం 120 పరుగుల లక్ష్యాన్ని నిలిపారు. మిగతా బౌలర్ల ప్రదర్శన సాధారణం.. ఫీల్డింగ్ అంతంతమాత్రం.. లక్ష్యం నిలిచే పరిస్థితి లేదు. పాక్‌పై ఆధిపత్యం కొనసాగేలా లేదు.. అభిమానుల్లో ఆశలు సన్నగిల్లిపోతున్నాయి.కానీ వచ్చినవాడు బుమ్రా.. అతనొస్తే పరుగులు ఆగిపోవాల్సిందే.. వికెట్ పడాల్సిందే..!అతను బంతుల్ని బుల్లెట్లలా మార్చి సంధిస్తుంటే.. పాక్ బ్యాటర్లు విలవిలలాడిపోయారు. ఆశలు వదులుకున్న మ్యాచ్‌లో బుమ్రా అద్భుతాలు చేయడంతో భారత్ చిరస్మరణీయ విజయాన్నందుకుంది.టీ20 ప్రపంచకప్‌లో మరోసారి పాకిస్థాన్‌పై భారత్‌దే ఆధిపత్యం. కానీ ఈసారి విజయం అంత తేలిగ్గా రాలేదు. మ్యాచ్‌లో చాలా వరకు పాక్ ఆధిపత్యమే సాగి, భారత్‌కు ఓటమి భయమూ తప్పలేదు. కానీ ప్రతికూల పరిస్థితుల్లో జస్‌ప్రీత్ బుమ్రా (3/14) గొప్ప బౌలింగ్ ప్రదర్శన చేయడంతో భారత్ 6 పరుగుల స్వల్ప తేడాతో గట్టెక్కింది. వర్షం ప్రభావం చూపిన ఈ మ్యాచ్‌లో మొదట భారత్ 19 ఓవర్లలో 119 పరుగులకే కుప్పకూలింది. రిషబ్ పంత్ (42బీ 31 బంతుల్లో 6ఐ4) టాప్‌స్కోరర్. పాక్ బౌలర్లలో నసీమ్ షా (3/21), హారిస్ రవూఫ్ (3/21), మహ్మద్ ఆమిర్ (2/23) అదరగొట్టారు. అనంతరం బుమ్రాకు తోడు హార్దిక్ పాండ్య (2/24) కూడా రాణించడంతో పాక్ నిర్ణీత ఓవర్లలో 113/7కు పరిమితమైంది. మహ్మద్ రిజ్వాన్ (31బీ 44 బంతుల్లో 1ఐ4, 1ఐ6) మినహా బ్యాటర్లు తేలిపోయారు. తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌ను ఓడించి, ఇప్పుడు పాక్‌పై నెగ్గిన భారత్.. సూపర్-8 చేరడమిక లాంఛనమే.ఉత్కంఠ.. ఉత్కంఠ..: లక్ష్యం చిన్నదే కావడంతో ఛేదనలో పాక్ ఆత్మవిశ్వాసంతోనే ఆడింది. బుమ్రా తన తొలి ఓవర్లోనే రిజ్వాన్ వికెట్‌కు రంగం సిద్ధం చేశాడు కానీ.. ఫైన్ లెగ్‌లో దూబె తేలికైన క్యాచ్‌ను వదిలేయడంతో అది పాక్‌కు బాగా కలిసొచ్చింది. తర్వాత రిజ్వాన్ నిలకడగా ఆడుతూ పరుగులు సాధించాడు. స్వల్ప ఛేదనలో పాక్ 26/0తో నిలవడంతో భారత అభిమానుల్లో నైరాశ్యం అలుముకుంది. ఈ స్థితిలో బుమ్రా.. బాబర్ (13)ను ఔట్ చేసి భారత్‌కు తొలి బ్రేక్ అందించాడు. అయితే ఉస్మాన్ (13)తో కలిసి రిజ్వాన్ ఇంకో అయిదు ఓవర్లకు పైగా వికెట్ ఇవ్వకపోవడంతో 10 ఓవర్లకు 57/1తో పాక్ లక్ష్యం దిశగా సాగింది. మ్యాచ్‌పై ఆశలు సన్నగిల్లుతున్న సమయమది. ఈ దశలో ఉస్మాన్‌ను అక్షర్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. భారత్ సమీక్షలో ఈ వికెట్ సాధించింది. అయినా ఆందోళన తొలగిపోలేదు. ఎందుకంటే రిజ్వాన్ క్రీజులో పాతుకుపోయాడు. మరోవైపు ఫకార్ వస్తూనే ఎదురుదాడికి దిగాడు. 12 ఓవర్లకు 72/2తో పాక్ మరింత ముందంజ వేసింది. కానీ ఇక్కడ్నుంచే భారత్ తిరిగి పోటీలోకి వచ్చింది. వేగంగా ఆడే ప్రయత్నంలో జమాన్ (13) వెనుదిరగ్గా.. రిజ్వాన్‌ను బౌల్డ్ చేసిన బుమ్రా భారత శిబిరంలో మరింత ఉత్సాహాన్ని నింపాడు. షాదాబ్ (4) కూడా ఎక్కువసేపు నిలవలేదు. సాధించాల్సిన రన్‌రేట్ కూడా పెరిగింది. 17 ఓవర్లకు పాక్ స్కోరు 90/5. పాక్‌కు కష్టంగా మారుతున్న సమయంలో 18వ ఓవర్లో ఒక నోబాల్, ఒక వైడ్ వేయడంతో పాటు మొత్తంగా 9 పరుగులిచ్చిన సిరాజ్.. ఆ జట్టుకు కొంత ఉపశమనాన్నిచ్చాడు. కానీ ఈ దశలో బుమ్రా మరోసారి అద్భుతమే చేశాడు. 19వ ఓవర్లో కేవలం 3 పరుగులే ఇచ్చి ఇఫ్తికార్ (5)ను ఔట్ చేశాడు. ఈ ఓవర్లో అతను మూడు డాట్ బాల్స్ వేయడం విశేషం. చివరి ఓవర్ (అర్ష్‌దీప్) తొలి బంతికే ఇమాద్ (15) ఔట్ కావడంతో మ్యాచ్ భారత్ చేతుల్లోకి వచ్చేసినట్లే కనిపించింది. కానీ 4, 5 బంతులకు నసీమ్ షా 2 ఫోర్లు కొట్టడంతో కొంత ఉత్కంఠ రేగింది. చివరి బంతికి సింగిలే రావడంతో మ్యాచ్ భారత్ సొంతమైంది.